


వెంకయ్య నాయుడా? వెంకయ్య నాయకుడాయన!!

పల్లెలో పుట్టి పద్మ విభూషణుడి దాకా
ఉదయగిరి నుండి ఉపరాష్ట్రపతి దాకా
అలుపెరుగని ముప్పవరపు వంశాంకురము
ఆదర్శమునకు నిలువెత్తు నిదర్శనము
వెంకయ్య నాయుడా? వెంకయ్య నాయకుడాయన

చిన్న తనముననే తల్లిని కోల్పోయాడు నాడు
చిన్మయ మూర్తిగా దేశ మాత అక్కున చేరాడు
చిరు ప్రాయముననే చురుకైన వ్యక్తిగా మారాడు

చిర కాలముననే తాను అందరి వాడయ్యాడు
వెంకయ్య నాయుడా?  వెంకయ్య నాయకుడాయన

విద్యార్థుల ముందుండి నడిపాడు నాయుడు
వివాదాలు కాదు నినాదాలు చేసి ఎదిగాడు
భుజాల మీద జనసంఘ జెండాలు మోసినాడు
గోడల మీద పార్టీ సిద్ధాంతాలు వ్రాసినాడు
వెంకయ్య నాయుడా?  వెంకయ్య నాయకుడాయన!

జీవితమున ఉషోదయం ప్రభవించింది
సహ ధర్మ చారిణీ సమేతమై ప్రజా సేవకు నాంది
దీపమ్మ జననం జన్మకు జ్యోతి ప్రజ్వలనం
జనులందరూ పొందినారు ఎంతో హర్షాతిరేకం
వెంకయ్య నాయుడా?  వెంకయ్య నాయకుడాయన!

జై ఆంధ్రా ఉద్యమానికి ఊపిరి అయ్యాడు
జయ ప్రకాశ్ నారాయణకు జైజైలు కొట్టాడు
జనసంఘలో జీవితమును పండించాడు
జైజైల నుండి నాడు జైలుకే వెళ్ళాడు
వెంకయ్య నాయుడా?  వెంకయ్య నాయకుడాయన!

భారతీయ జనతా పార్టీ భవితకు పునాది వేశాడు
భారతీయతకు తానొక నిలువుటద్దంబయ్యాడు
మాతృ దేశం...మాతృ భాషకు గౌరవం ఇచ్చాడు
మహనీయుల తోడుగా మనీషిగా ఎదిగాడు
వెంకయ్య నాయుడా?  వెంకయ్య నాయకుడాయన!

గెలిపించిన ఉదయగిరిని మరువలేదు
ఓడించిన ఆత్మకూరును మరువలేదు

జైలులో వేసిన ఇందిరమ్మను మరువలేదు
తోడు నిలచిన బంధు మిత్రులను మరువలేదు
వెంకయ్య నాయుడా? వెంకయ్య నాయకుడాయన!

వాజపేయికి...అద్వానీకి వారసుడయ్యాడు
పార్టీ వీడలేదు... పతాకం మార్చలేదు
పదవులు వారినెప్పుడూ ఎమార్చనూలేదు
భాజపాకు తాను దేశాధ్యక్షుడయ్యాడు
వెంకయ్య నాయుడా? వెంకయ్య నాయకుడాయన!

మోడీని ప్రధానమంత్రిగా ప్రతిపాదించారు
భాజపా ప్రభుత్వాన్ని దేశములో సాధించారు
మంత్రిగా బాధ్యతలు దీక్షా దక్షతలతో నెరవేర్చారు
మనిషిగా విలువలకు కట్టుబడి నిలిచారు
వెంకయ్య నాయుడా? వెంకయ్య నాయకుడాయన!

అమ్మను కోల్పోయినా ఏడవలేదేమో నాడు అమ్మవంటి పార్టీకి దూరం కాలేక ఏడ్చినాడు
చిరకాల లక్ష్యాల కోసమై ఉప రాష్ట్రపతి అయ్యాడు
రాజ్య సభను నడిపించి ఆ. 370నే రద్దు చేశాడు
వెంకయ్య నాయుడా? వెంకయ్య నాయకుడాయన!

వారి జీవితం సదా సంస్మరణీయం
వారి పెదవికి లేదులే ఎన్నడూ విరామం
మంచిని పెంచుతూనే వుంటారెప్పుడూ
విలువలు పంచుతూనే బ్రతుకుతారెప్పుడూ
వెంకయ్య నాయుడా? వెంకయ్య నాయకుడాయన!

77వ పుట్టు పండుగ శుభాకాంక్షల శక్తి
ఏడేడు లోకాల వినిపించేను వారి కీర్తి

మా శర్మ వ్రాసిన వారి జీవిత కథ స్ఫూర్తి
వీనుల విందాయనులే ఇది మా ప్రాప్తి
వెంకయ్య నాయుడా? వెంకయ్య నాయకుడాయన!

ప్రేమతో...ప్రార్థనలతో
బాలచంద్ర
అభయ ఫౌండేషన్